క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి విరాళాలు



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న జెడ్పీటీసీ పి.ఎస్.రాజు

పరవాడ: నాయుడుపాలెం శివారు గొల్లపేటలో శ్రీ కృష్ణాలయ నిర్మాణానికి ఆదివారం పలువరు విరాళాలు అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు పైల సన్యాసిరాజు రూ.10 వేలు, ఉత్తరాంధ్ర జిల్లాల బీసీ సంక్షేమ సంఘ చైర్మన్ కూండ్రపు కృష్ణంనాయుడు రూ.3016 విరాళం అందజేశారు. కార్యక్రమంలో నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య, గొర్లివానిపాలెం ఇన్‌చార్జి గొర్లి గోపి, పార్టీ నాయకులు బండారు శ్రావణ్, సారిపల్లి సోమునాయుడు, అశోక్, ఉప్పల నరసింగరావు, జి.నరేష్ పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు



సర్వీస్ రోడ్డులో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేస్తున్న అమ్ములపాలెం గ్రామస్తులు

సబ్బవరం: మండలంలోని అనకాపల్లి–ఆనందపురం జాతీయ రహదారిలో నారపాడు వైపు వెళ్లే సర్వీసు వద్ద రోడ్డు వద్ద ప్రమాదాల నియంత్రయణకు ఆదివారం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు.ఈ రోడ్డు వద్ద తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగతుండడంతో అమ్ములపాలెం గ్రామస్తుల సహకారంతో ఈ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశామని నారపాడు సర్పంచ్ ఎం.శంకరావు తెలిపారు.


శ్రావణమాస పూజలకు వేళాయె



సిరులతల్లి కనకమహాలక్ష్మి

దాబాగార్డెన్స్ : ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు, విశాఖ వాసుల ఆరాధ్యదైవం కనకమహాలక్ష్మి దేవస్థానంలో ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 15 వరకు శ్రావణమాసాన్ని పురస్కరించుకుని శ్రావణలక్ష్మీ ప్రత్యేక కుంకుమ పూజలు జరపనున్నారు. నెల రోజులూ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, అలాగే గురు, శుక్రవారాల్లో 2 విడతలుగా ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, 9.30 నుంచి 10.30 గంటల వరకు ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించనున్నారు. ప్రత్యేక పూజలో సంకల్పం, లక్ష్మీ సహస్రనామాలు, లక్ష్మీ హోమం, అమ్మవారి దర్శనం, వేద ఆశీర్వచనం చేపట్టనున్నారు. పూజలో పాల్గొనే భక్తులకు అవసరమైన పూజా సామగ్రిని దేవస్థానమే సమకూరుస్తుంది. విశిష్ట సామూహిక కుంకుమ పూజలో పాల్గొనదలిచే భక్తులు (దంపతులు) రూ.400 రుసుం చెల్లించాలి. పూజ అనంతరం భక్తులకు శేషవస్త్రంగా కండువా, జాకెట్టు ముక్క, పావుకేజీ పులిహోర, పావుకేజీ చక్కెర పొంగలి, శీచక్రయంత్రం (రాగి) మహాప్రసాదంగా అందజేస్తారు.

ఎర్నిమాంబకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో ఎర్నిమాంబ అమ్మవారు

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం పరిధి కాన్వెంటు కూడలిలో వెలసిన ఎర్నిమాంబ అమ్మవారి ఆలయంలో అధిక శ్రావణ మాస శుద్ధ ద్వాదశి ఆదివారాన్ని పురస్కరించుకుని భక్తులతో కిటకిటలాడింది. ఆలయ పూజారమ్మ వాసుపల్లి విజయమ్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలకంరించారు. ఆలయ ప్రధాన అర్చకులు పులఖండం శ్రీకాంత్ శర్మ ఉదయం నుంచి అమ్మవారికి కుంకుమ పూజలు, విశేషార్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ప్రత్యేక ఉచిత దర్శనాలు ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తులు వంటావార్పు చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈవో డీవీఎస్ సురేష్‌బాబా, సిబ్బంది రామకృష్ణ, ప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రోడ్డు ధ్వంసం!

- భారీ వాహనాల రాకపోకలే కారణం
- ఏడాదిన్న గడవక ముందే దెబ్బతిన్న వైనం



ధ్వంసమైన ఊటగెడ్డ–ఎన్టీపీసీ రోడ్డు

పరవాడ: ఊటగెడ్డ–ఎన్టీపీసీ రహదారి అధ్వానంగా మారింది. దీంతో రాకపోకలకు అనేక గ్రామాల ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు నిత్యం అవస్థలు పడుతున్నారు. రహదారి మరమ్మతులకు ప్రభుత్వం ఏడాదిన్నర కిందట సుమారు రూ.60 లక్షలు మంజూరు చేసింది. ఆ నిధులతో రహదారిని తారురోడ్డుగా తీర్చిదిద్దారు. కాగా ఈ రహదారిలో తరచూ వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్న భారీ వాహనాల కారణంగా రోడ్డు పలు చోట్ల ధ్వంసమైంది. వాడచీపురుపల్లి, ముత్యాలమ్మపాలెం, తంతడి, నాయుడుపాలెం, తిక్కవానిపాలెం అనేక శివారు గ్రామాల ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. కొంత కాలం నుంచి రహదారి మరమ్మతులకు నోచుకోవడంతో ఇబ్బందులు పడడమే కాకుండా ప్రమాదాల బారిన పడుతున్నారు. ఊటగెడ్డ–ఎన్టీపీసీ రహదారిలో ఏర్పడిన భారీ గుంతలు ప్రయాణికుల పాలిట శాపంగా మారాయి. చీకటి పడితే వాటిని గుర్తించలేక ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాల బారిన పడి గాయాలపాలవుతున్నారు. రహదారిని భారీ వాహనాల రాకపోకలకు తగ్గట్టు తీర్చిదిద్దక పోవడం వల్ల బరువైన బూడిద, బొగ్గు లారీలు ప్రయాణిస్తున్న సమయంలో రోడ్డు కుంగిపోయి ఎక్కడికక్కడ ధ్వంసమవుతోంది. రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్టీసీ బస్సు, ఆటో ఢీ

- ఇద్దరికి తీవ్ర గాయాలు
- మరో ఇద్దరికి స్వల్ప గాయాలు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు



వెదుళ్లనరవ సమీపంలో ఒక దాన్ని మరొకటి ఢీకొన్న ఆటో,ఆర్టీసీ బస్సులు

సబ్బవరం: మండలంలోని వెదుళ్లనరవ సమీపంలో అల్లిమెట్ట మలుపు వద్ద ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా బొండపల్లి మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన వర్రి గోపాలం(35),చల్లా శ్రీను(35),అల్లు సూరిసత్యం(52),వేమలి కృష్ణమ్మ ఆదివారం ఉదయం దువ్వాడలోని తమ బంధువుల ఇంటికి ఆటోలో శుభకార్యానికి వచ్చారు. తిరిగి స్వగ్రామం వెళ్తుండగా వెదుళ్లనరవ సమీపంలోని అల్లిమెట్ట మలుపు వద్దకు వచ్చే సరికి చోడవరం నుంచి గాజువాక వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటోలో కూర్చున్న నలుగురిలో వర్రి గోపాలం,అల్లు సూరిసత్యం తలలకు తీవ్రగాయాలు కాగా మిగిలిన ఇద్దరికీ స్వల్పగాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రులను స్థానికులు దువ్వాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అవయవదానాన్ని ఆరోగ్యశ్రీలో చేర్చాలి



మాట్లాడుతున్న గుడూరు సీతామహాలక్ష్మి

సీతంపేట: పేదలకు ఉపయోగపడేలా అవయవ మార్పిడి శస్త్రచికిత్సలను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాలని సావిత్రిభాయి పూలే ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ గూడూరు సీతామహాలక్ష్మి కోరారు. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో ఆదివారం జరిగిన ప్రపంచ అవయనదాన వారోత్సవాల ముగింపు సభలో ఆమె మాట్లాడారు. కేజీహెచ్ వంటి ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవయవ మార్పిడి ఆపరేషన్ల కోసం ప్రత్యేక యూనిట్ ఏర్పాటు చేయాలని, దానికి అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలన్నారు. అవయవదానం చేసిన వారి పిల్లలకు ప్రోత్సాహకంగా ఉచిత విద్య, కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని సూచించారు. ఉన్నత విద్యా సిలబస్‌లో అవయవదానాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని, ఈ విషయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ సీవీవో ఎస్.కరుణరాజు మాట్లాడుతూ అవయవదానంతో ఎంతో మందికి పునర్జన్మనిస్తున్న వారంతా దేవుళ్లతో సమానమన్నారు. అటువంటి కార్యాన్ని పెద్ద ఎత్తున చేస్తున్న గూడూరు మహాలక్ష్మి సేవలను అభినందించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద మాట్లాడుతూ బ్రెయిన్ డెడ్ అయిన వారు అవయవ దానం చేయడం వల్ల వారి నుంచి సేకరించిన గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, ప్రేగులు, ఎముకలు, మూలుగ, కళ్లు మరణానికి చేరువైన వారికి అమర్చడం ద్వారా వారికి జీవితాన్ని ప్రసాదించవచ్చని పేర్కొన్నారు. అవయవదానానికి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా శరీరదాతలకు అభినందన పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు, ఏఎంసీ ప్రొఫెసర్ వి.పద్మజ, అనకాపల్లి డీటీవో వి.ఎల్.సుభాషిణి, ట్రస్టు కార్యదర్శి ఎస్.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

విశేషంగా ఆర్జిత సేవలు



నిత్య కల్యాణంలో పాల్గొన్న ఉభయదాతలు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం ఆర్జిత సేవలు విశేషంగా జరిగాయి. ఉదయం 7 నుంచి స్వర్ణపుష్పార్చన నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై అధిష్టంపజేశారు. స్వామి సన్నిధిలో విష్వక్సేనపూజ, పుణ్యావావచనం నిర్వహించారు. అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహిస్తూ 108 స్వర్ణ పుష్పాలతో అర్చన చేశారు. ఆలయ సూపరింటెండెంట్ సునీల్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

- శ్రీ వరాహ లక్ష్మీనసింహస్వామికి ఆదివారం నిత్య కల్యాణం విశేషంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్టంపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, సంకల్పం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.
- శ్రీ వరాహ లక్ష్మీనసంహస్వామికి ఆదివారం గరుడసేవ వైభవంగా జరిగింది. స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని వెండి గరుడవాహనంపై అధిష్టంపజేశారు. భక్తులను గరుడ వాహనం చుట్టూ ప్రదక్షిణ చేయించారు. విశేషంగా హారతులు అందజేశారు.

కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాస్తున్న కేంద్రం



మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేశు

సీతంపేట: కార్మిక ప్రయోజనాలను విస్మరించి కార్పొరేట్ వరాలకు మోదీ సర్కార్ కొమ్ముకాస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేశు విమర్శించారు. రామాటాకీస్ వద్ద ఒక ఫంక్షన్ హాల్లో ఆదివారం ఏఐటీయూసీ విశాఖ జిల్లా 13వ మహాసభ ముగింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ఫాసిస్ట్ ధోరణికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

సామాజిక సేవా రంగంలో బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం, విదేశీ పెట్టుబడులు ఆహ్వానించడం వంటి నిర్ణయాల వల్ల దేశం ఆర్థికంగా దివాళా తీస్తోందని విమర్శించారు. విశాఖపట్నం కేంద్రంగా ఉన్న అనేక ప్రభుత్వ రంగ సంస్థల్లో స్టీల్‌ప్లాంట్ ఒక్కటని, దానిని కూడా నష్టాల సాకుతో ప్రైవేటుపరం చేయడానికి కేంద్రం చర్యలు చేపట్టిందన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్‌లుగా మార్చివేసిందన్నారు.

ఏఐటీయూసీ జిల్లా కమిటీ ఎన్నిక..

మహాసభ సందర్భంగా ఏఐటీయూసీ విశాఖ జిల్లా నూతన నాయకత్వం ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా ఎం.మన్మథరావు, ప్రధాన కార్యదర్శిగా జి.ఎ స్.జె.అచ్యుతరావు ఎన్నికయ్యారు. ముందుగా ఏఐటీయూసీ జెండాను సీనియర్ నాయకుడు బి.సి. మసేన్ ఎగురవేశారు.

వృద్ధురాలికి ఆశ్రయం

గోపాలపట్నం: ఓ వృద్ధురాలికి బుచ్చిరాజుపాలెంలోని జీవీఎంసీ నిరాశ్రయ వసతి గృహంలో ఆశ్రయం కల్పించారు. 104 ఏరియా బస్‌స్టాప్ వద్ద నడవలేని పరిస్థితిలో వృద్ధురాలు ఉందన్న సమాచారంతో వసతి గృహం మేనేజర్ ఎల్లేటి మమత ఎయిర్‌పోర్టు పోలీసుల సహకారంతో వెళ్లారు. వసతి గృహానికి తీసుకు వచ్చి సపర్యలు చేసి ఆమె ఆకలి తీర్చారు. ఇప్పటి వరకు ఈ వసతి గృహంలో పురుషులు మాత్రమే ఉండే వారు. ఇక నుంచిపై అంతస్తులో పురుషులు, కింద అంతస్తులో మహిళలు ఉంచేందుకు మేనేజర్ మమత ప్రయత్నాలు చేస్తున్నారు.

చలనచిత్రాల నిర్మాణానికి ప్రభుత్వ సహకారం



సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

సీతంపేట: ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో ఏపీ జూనియర్ ఆర్టిస్ట్ యూనియన్, డ్యాన్స్ డైరెక్టర్స్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగింది. ముఖ్య అతిథి ఎస్‌వీకే సినిమా నిర్మాత, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ సభ్యులకు నియామక పత్రాలు అందించారు. అనంతరం 500 మంది పేద కళాకారులకు బియ్యం, నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి అందాలకు నిలయమైన విశాఖ నగరంలో చలనచిత్రాలు నిర్మించేందుకు ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తుందన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఫిల్మ్ ఇండస్ట్రీ విశాఖ తరలి రావడానికి పలు సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షులు రాజా, రామారావు, రమేష్, నాగేంద్రమ్మ, నిర్మల భాను, విజయరమణి, శివ, మేరీ, సూర్య, ఏపీ టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్, వైఎస్సార్‌సీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలు రాధ, ఏపీ టిక్ మెంబర్ సుశీల పాల్గొన్నారు.

ముగిసిన నవదిన ప్రార్థనలు



ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం పరిధి పునీత పేతురు ప్రధాన దేవాలయంలో ఆదివారం పారిస్ పాస్టిల్ కౌన్సిల్ (పీపీసీ) ఆధ్వర్యంలో నవదిన ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెయింట్ పీటర్స్ విచారణ గురువులు ఫాదర్ జొన్నాడ జాన్‌ప్రకాష్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్లీప్ గుర్సువీధిలో దేవమాత ఆలయం వద్ద జపమాల, దివ్య పూజాబలులు నిర్వహించారు. సాయంత్రం మేళ తాళాలతో దేవర ప్రసాదాల మాత అవతారంలో దేవమాత తేరు (పల్లకి) ఉత్సవం నిర్వహించారు. స్లీప్ గుర్సువీధి, రే బరిల్, సిరిల్ మాన్యువల్, డయాస్, నికోలస్ తదితర వీధుల్లో ఊరేగించారు. ఆగస్టు 15న దేవమాత ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కోడిగుడ్ల పూర్ణిమ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కోడిగుడ్ల శ్రీధర్ నేతృత్వంలో సుమారు రూ. 50 వేల వ్యయంతో ఈ ఉత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీపీసీ సభ్యులు వై.అమర్‌దీప్, ఆదిరెడ్డి చార్లీ, పి.ఆనందరావు, గురు మండలి సలహా సంఘం సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

'ఉక్కు' ఉద్యమం ఆగదు



913వ రోజు దీక్ష శిబిరంలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు, కార్మికులు

కూర్మన్నపాలెం: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకుని ఆ అంశానికి స్వస్తి పలికే వరకు కార్మికులు చేస్తున్న ఉద్యమాలు ఆగవని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద ఆదివారం నాటికి 913వ రోజుకు చేరుకున్న ఉక్కు రిలే నిరాహార దీక్షల్లో హెచ్‌ఎంఎస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్మికులు కూర్చొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ ప్లాంట్‌ను అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎన్నో ఏళ్లుగా ఇక్కడ కార్మిక వర్గం ఎంతగానో శ్రమించిందన్నారు. ఇలాంటి పరిశ్రమను అమ్మాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గమని, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించే వరకు వినూత్న రీతిలో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్మికుల ఆర్థిక ప్రయోజనాలకు భంగం కలిగించడమే కాక ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తూ ప్లాంట్‌ను నష్టాల ఊబిలోకి నెట్టే ప్రయత్నం చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, హెచ్‌ఎంఎస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్మికులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక.. అపూర్వ వేడుక



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రావలమ్మపాలెం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

సబ్బవరం: మండలంలోని రావలమ్మపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. పాఠశాలలో 1994–95లో పదోతరగతికి చదివిన వారు సుమారు 28 ఏళ్ల తర్వాత చోడవరం మండలంలోని అడ్డూరు మజ్జిగైరమ్మ ఆలయ ఆవరణలో కలుసుకున్నారు. వీరంతా ఒకరినొకరు పలకరించుకుని నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం గ్రూపు ఫొటోలు తీసుకుని సహపంక్తి భోజనాలు చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో సబ్బవరం వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద్, రాయపుర అగ్రహారం సర్పంచ్ పిల్లల అప్పలనాయుడు,సబ్బవరపు చిన్నంనాయుడు, జక్కాన నాగేశ్వరరావు,అనకాపల్లి ముత్యాలరావు,బండారు విజయ కుమారి,మంగ, సీహెచ్ లక్ష్మి తదితరులు ఉన్నారు.

అష్టలక్ష్మి అమ్మవార్లకు విశేష హారతి



హారతి సమర్పిస్తున్న సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి, మాతా రమ్యానంద భారతి

సీతంపేట: లలితానగర్ లలితా పీఠంలో జరుగుతున్న అష్టపద్మ కుండాత్మక అష్టలక్ష్మీ మహాయాగంలో భాగంగా ఆదివారం సాయంత్రం అష్టలక్ష్మీ వైభవం అత్యంత ఘనంగా నిర్వహించారు. కుర్తాళ పీఠం ఆస్థాన పండితులు మాచవోలు రమేష్‌శర్మ వేద మంత్రాలతో అష్టలక్ష్మీ అమ్మవార్లకు విశేష అర్చన, దర్బారు సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా లలితా పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతీ మహాస్వామి అష్టలక్ష్మీ అమ్మవార్లకు హారతి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మికి అత్యంత ప్రీతిపాత్రమైన శ్రావణ మాసం అధిక మాసంగా వచ్చిందన్నారు. అధిక మాసంలో పూజ, జప, హోమాలూ చేస్తే అధికమైన సత్ఫలితాలు వస్తాయని శ్రీమహావిష్ణువు అధిక మాస ప్రాశస్త్యంలో చెప్పారని పేర్కొన్నారు. కార్యక్రమంలో శక్తి పీఠాధీశ్వరి మాతా రమ్యానంద భారతి స్వామిని పాల్గొన్నారు. పీఠం మేనేజర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సబ్బవరం మండల రెవెన్యూ అధికారుల సమాచారం

అధికారి	పేరు	ఫోన్ నంబర్
తహసీల్దార్	బి. సత్యనారాయణ	94901 49191
డిప్యూటీ తహసీల్దార్	ఐ. వెంకట్	99634 12272
ఎన్నికల డీటీ	అర్జునరావు	94917 85847
సీఎస్‌డీటీ	లీలాశేష కుమారి	96187 84301
రీ సర్వే డీటీ	వై. గణేష్	88861 99399
సీనియర్ సహాయరాకులు	జి. కాసులమ్మ	97041 88796
ఎంఆర్ఐ	బి. వీరయ్య	95538 90010
మండల సర్వేయర్	కె. శ్రీనివాసరావు	94915 72269
సహాయ గణాంకాధికారి	ఎం. రమాదేవి	94929 00935
జూనియర్ అసిస్టెంట్	బి. నాగభూషణరావు	88975 38650
టైపిస్టు	డి. వినయ్ సత్యకుమార్	83328 02101

వీఆర్వోల ఫోన్ నంబర్లు

గ్రామం	పేరు	ఫోన్ నంబరు
తవ్వవానిపాలెం	జి. దాసు	99894 30886
చింతగట్ల అగ్రహారం	ఎన్. నారీమణి	91777 86684
ఆరిపాక,లగిశెట్టిపాలెం	చందక సునంద	99596 02051
శిరసపల్లి,బంగారమ్మపాలెం	డి. నాగేశ్వరరావు	94941 98093
టెక్కలిపాలెం	ఎస్. రవి	98493 68309
రాయపుర అగ్రహారం	ఈఎస్ఎస్ అప్పారావు	80088 16870
అనకపల్లి,ఎరుకునాయుడుపాలెం	పి. విజయశ్రీ	98852 48103
ఇరువాడ,బాటజంగాలపాలెం, డీఎంఎస్‌పురం	రామ అప్పారావు	73822 47710
నారపాడు,నల్లరేగులపాలెం, సబ్బవరం–3	కె. అనంత్ కుమార్	95425 80910
గుల్లేపల్లి,అయ్యన్నపాలెం,బోదువలస	ఎన్. దేముడుబాబు	85550 46429
మల్లునాయుడుపాలెం	ఎస్‌టీ రామకాసు	96524 85999
గౌటివాడ,గాలిభీమవరం	వి. రూప	95738 13003
పైడివాడ,పైడివాడ అగ్రహారం	జి. సౌజన్య	77806 13797
గొల్లలపాలెం,విప్పాక అగ్రహారం, సబ్బవరం–2	పి. శేషగిరి	90305 50496
మొగలిపురం,ఎల్లుప్పి	కె .విజయలక్ష్మి	96527 65189
అమృతపురం	పి. జగన్నాథం	70958 19068
అజనగిరి,నంగినారపాడు, వెదుళ్లనరవ,గంగవరం	జి. వెంకటేష్	96428 65082
సబ్బవరం–1	కె. రుక్మిణి	99853 13238
అంతకాపల్లి,వంగలి	పీవీఎస్ఎన్ మూర్తి	86880 58029
సబ్బవరం–4	ఎస్. నూకరత్నం	96187 44254

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం



పద్మశాలి నాయకులను సత్కరిస్తున్న దృశ్యం

ఆరిలోవ: ఆంధ్రప్రదేశ్ పద్మశాలి ఎంప్లాయిస్ యూనియన్ విశాఖపట్నం జిల్లా కార్యవర్గం సమావేశం ఆదివారం జీవీఎంసీ పదో వార్డు పరిధి ఆదర్శ నగర్‌లో జరిగింది. యూనియన్ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల కార్యవర్గం సభ్యులతో పాటు అఖిల భారత పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యుడు ఆకుల ఎ.విశ్వేశ్వరరావును సత్కరించారు. అనంతరం పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.వి.ఎస్. రామకృష్ణ మాట్లాడుతూ పద్మవాలి ఉద్యోగులు ఐకమత్యంతో ఉండాలన్నారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించే దిశగా సంఘం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కె.సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు మోహన్ మురళీ, సభ్యులు పాల్గొన్నారు.